:: " సుందరకాండ పఠనం " - కార్యక్రమ ప్రారంభంలో ... :: (31.10.2020)

**01.** పల్లవి : దేవ శిఖామణివి దిష్టదైవమవు నీవు ।
యీవల నీ బంట నాకు నెదురింక నేది ॥ ॥ దేవశిఖామణివి ॥

**02.** చరణం : కామధేనువు పిదుకగల కోరికె లివెల్ల ।
కామధేనువులు పెక్కు గాచే కృష్ణుడవట ।
కామించి నీ బంటనట కమ్మి నిన్ను దలచితి ।
ఏమి మాకు గడమయ్య యిందిరా రమణా ॥ ॥ దేవశిఖామణివి ॥

**03.** చరణం : యెంచ కల్పవృక్షమును యిచ్చు సిరులెల్లాను ।
నించి కల్పవృక్షముల నీడల కృష్ణుడవట ।
అంచెల నీ బంటనట ఆత్మలో నిన్ను నమ్మితి ।
వంచించ కడమ యేది వసుధాధీశ ॥ ॥ దేవశిఖామణివి ॥

**04.** చరణం : తగనొక్క చింతామణి తలచినట్ల చేసు ।
మిగుల కౌస్తుభమణి మించిన కృష్ణుడవట ।
పగటు శ్రీ వేంకటేశ భక్తుడ నీకట నేను ।
జగములో కొఱతేది జగదేక విభుడా ॥ ॥ దేవశిఖామణివి ॥

\- - -